పత్తి దగ్ధం

బోథ్, డిసెంబర్ 16 : పిప్పల్‌ధరి గ్రామంలో సోమవారం జరిగిన ప్రమాదంలో పత్తి దగ్ధమైంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. బండారి కమలాకర్ అనే రైతు పత్తిని తన పొలంలోని షెడ్డులో నిలువ ఉంచాడు. షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించి పత్తి కుప్పకు అంటుకున్నాయి. 4 క్వింటాళ్ల పత్తి కాలిపోయింది. పత్తితోపాటు స్ప్రింక్లర్లు, పైపులు కాలి బుడిద అయ్యాయి. అగ్ని ప్రమాదంతో బాధిత రైతుకు రూ.50 వేల వరకు నష్టం వాటిల్లింది.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

బోథ్, డిసెంబర్ 16: ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన బిల్లులు వెంటనే చెల్లించాలని సోమవారం బోథ్ ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవో కుమ్మరి పోశెట్టిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి మహ్మద్ రఫీ మాట్లాడుతూ కోడి గుడ్డు మార్కెట్‌లో రూ.7.50 ఉండగా ప్రభుత్వం మాత్రం రూ.5 చెల్లిస్తుందన్నారు. బకాయిలు రాకపోవడంతో తము మధ్యాహ్న భోజనం వండలేకపోతున్నామన్నారు. ఈ నెల 17 నుంచి వంటలు చేయడం నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు విజయకళ, ఉపాధ్యక్షురాలు ఆశమ్మ, రోషిణి, గంగమ్మ, బుచ్చన్న, లక్ష్మి పాల్గొన్నారు.

పత్తి పంట కాలాన్ని పాడిగించొద్దు

జైనథ్, డిసెంబర్ 16: డిసెంబర్ తర్వాత పత్తి పంటలు ఎత్తి పరిస్థితుల్లో పొడిగించొద్దని, లేకుంటే వచ్చే సీజన్‌లో అధికంగా పురుగు ఉధృతి ఉంటుందని ఏఈవో తౌసిఫ్ అన్నారు. సోమవారం పెండల్‌వాడ గ్రామంలో పత్తి పంట క్షేత్రస్థాయి సందర్శన చేశారు. ప్రస్తుతం చలి ఎక్కువగా ఉన్నది కనుక పత్తి పంటలో చాలా చోట్ల గులాబీ రంగు పురుగు ఉధృతి ఉందన్నారు. నివారణకు క్లోరంట్రానిలిప్రోల్, లాంబ్డా సైహలో థ్రిన్ లేదా సైఫర్ మైత్రిన్ 25 ఈసీ మందును పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ధర్మ సమాజ్ పార్టీ మండల కార్యవర్గం

తలమడుగు, డిసెంబర్ 16 : కజ్జర్ల గ్రామంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు అగ్గిమల్ల గణేశ్ మహారాజ్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా అగ్గిమల్ల నవీన్ మహారాజ్, ఉపాధ్యక్షుడిగా ఉపరపు శ్రీనివాస్, అగ్గిమల్ల రాములు, ప్రధాన కార్యదర్శిగా కీపర్ గంగన్న, కార్యదర్శిగా మైలారపు వినయ్ కుమార్, వినుకుమార్, కార్యవర్గ సభ్యులుగా ఎస్ అశోక్, చందు, రవి, అశోక్, గంగన్న, కార్తీక్‌ను ఎన్నుకున్నారు.

మునిగెల విరలకు ఏఎంసీ చైర్మన్ ఎలా ఇస్తారు?

ఎదులాపురం, డిసెంబర్ 16 : మునిగెల విరలకు ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎలా ఇస్తారు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దర్శనాల సంటెన్న ప్రశ్నించారు. సోమవారం ఆదిలాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడానికి మాదిగకులస్తులను ఎన్ని రోజులు ఇబ్బందులకు గురి చేస్తారన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వకపోతే భవిష్యత్‌లో కాంగ్రెస్ పార్టీ గెలవదన్నారు. అలాగే దళితులతో కలిసి ఆందోళన చేస్తామన్నారు. సమావేశంలో నాయకులు భూమన్న, ప్రవీణ్, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు నిలిపివేత

బేల, డిసెంబర్ 16: మండలంలోని అశపుర జిన్నింగ్ మిల్లులో పత్తి నిల్వలు ఎక్కువ కావడంతో 18, 19వ తేదీ వరకు పత్తి కొనుగోలు నిలిపి వేస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ అధికారి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రం పత్తి కొనుగోళ్లు చేస్తున్న సీసీఐ అధికారుల సూచన మేరకు నిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని బేల, జైనథ్ రైతులు గమనించి సహకరించాలని కోరారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

ఇచ్చోడ, డిసెంబర్ 16: ఇచ్చోడలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వేను సోమవారం ఎంపీడీవో లక్ష్మణ్, పంచాయతీ ఈవో సూర్యప్రకాశ్ పరిశీలించారు. అనంతరం మండలంలోని బోరిగామ, గేర్జం నర్సరీని పరిశీలించారు. వారి వెంట ఉపాధి హామీ ఏపీవో నరేందర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది ఉన్నారు.

కొనసాగుతున్న ఇంటింటి సర్వే...

సిరికొండ మండలంలో సమగ్ర ఇంటింటి సర్వే జోరుగా కొనసాగుతుంది. సోమవారం సర్వేను ఎంపీడీవో రవీందర్ పరిశీలించారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ సూచించారు. కుటుంబ సభ్యుల వివరాలను ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం నమోదు చేయాలన్నారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

ఇచ్చోడ, డిసెంబర్ 16 : ఇచ్చోడలో ఆదివారం అర్ధరాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల వద్ద రోడ్డుపై పోలీసులకు సెల్‌ఫోన్ దొరికింది. వివరాలు తెలుసుకొని సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఆదిలాబాద్‌లోని శాంతినగర్‌కు చెందిన ఆత్రం శంకర్‌కు ఏఎస్ఐ లక్ష్మీనారాయణ చారి, హెడ్‌కానిస్టేబుల్ అందజేశారు.

భైంసా వాసులకు సేవా పురస్కారాలు

భైంసా, డిసెంబర్ 16 : భైంసాకు చెందిన ఐకృత సేవా సమితి సభ్యుడు రోహిత్‌తో పాటు దివ్యాంగ శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పంచగుడి మహేశ్ సేవా పురస్కారాలు పొందారు. ఆదివారం ఆదిలాబాద్‌లో తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సాహిత్య సంబురాలు కార్యక్రమంలో సేవా పురస్కారాలు అందజేశారు. రోహిత్, మహేశ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ మేరకు పురస్కారం అందజేసినట్లు పురస్కార గ్రహీతలు తెలిపారు.

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

సోన్, డిసెంబర్ 16: సోన్‌లోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను సోమవారం డీఆర్డీవో విజయలక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమంలో డీపీఎం వెంకట సాయిప్రసాద్, ఏపీఎం గంగామణి, ఇండియాన్ బ్యాంకు మేనేజర్ కృష్ణ, సీసీలు, వీవోఏలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి

పెంబి, డిసెంబర్ 16: రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకొని పంటలు సాగు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి నవీన్ నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని ఇటిక్యాల, ఇటిక్యాలతండా, లోతోర్యతండా, తాటిగూడ గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ఆయన పర్యటించారు. భూసార పరీక్షల వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా మండలంలో 3400 మంది రైతులకు ఉచితంగా భూసార పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏఈవో రాజ్‌కుమార్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

అవినీతిపై విచారణ చేపట్టాలి

- కాంగ్రెస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు
- మున్సిపల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు

మున్సిపల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఖానాపూర్, డిసెంబర్ 16: ఖానాపూర్ మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని బీఆర్ఎస్ నాయకులు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్ సురేందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గౌరికర్ రాజు మాట్లాడుతూ ఖానాపూర్‌లో బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి పనులపై కాంగ్రెస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. పనులు ఎన్ని లక్షల నిధులతో ప్రారంభించారో తెలియకుండానే మున్సిపల్ చైర్మన్ పదవిలో ఉన్నారా అంటూ ప్రశ్నించారు. చైర్మన్ పదవిలో ఉంటూ అవినీతి, అక్రమాలను ఎందుకు బయటకు తీయడం లేదని మండిపడ్డారు. బాధ్యత రహితంగా వ్యవహరిస్తే పూర్తి వివరాలతో బయటకు తీస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో ఖానాపూర్ పట్టణాన్ని గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మార్చినట్లు గుర్తు చేశారు. అంతే కాకుండా రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులు, గురుకుల పాఠశాలల ఏర్పాటు, మున్సిపల్ పార్కు, ఫైర్ స్టేషన్ లాంటి అనేక కార్యాలయాలు ఏర్పాటు చేశామని అన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న చేసిన అభివృద్ధి పనులు మాత్రం శూన్యం అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్, ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు ఎల్లప్పుడు ప్రజల పక్షాన ఉంటూ అభివృద్ధిపై పోరాడుతామని అన్నారు. ప్రజలు కోరుకున్న ప్రజా పాలనలో కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా బీఆర్ఎస్‌లో జరిగిన అభివృద్ధిపై దిగజారుడు మాటలు మాట్లాడితే ఊరుకోబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజగంగన్న, నాయకులు ఖలీల్, మొయిద్, ప్రదీప్, శ్రావణ్, సమిత్, మహిపాల్, లాజర్, షాఫి, సుమన్, శ్రీనివాస్, లింగన్న, వాల్‌సింగ్, గజేందర్, మెహ్రాజ్, దివాకర్, గోపాల్, రాజ్‌కుమార్, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

పిచ్చిమొక్కలు తొలగింపు

డీ-3 కాల్వలో సిబ్బందితో పిచ్చి మొక్కలను తొలగిస్తున్న ఏఈ మురళీకృష్ణ, వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ

దస్తురాబాద్, డిసెంబర్ 16 : అధ్వానంగా కాల్వ..పంటకు సాగునీరు అందేది ఎప్పుడు. ..అని ఆదివారం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి నీటి పారుదల శాఖ అధికారులు స్పందించారు. సోమవారం మండల కేంద్రం గుండా భూత్కుర్, రాంపూ ర్, భూత్కుర్ గొండు గూడెం గ్రామాలకు సాగు నీరు అందించే డీ-3 కాల్వను సిబ్బందితో శుభ్రం చేయించారు. కాల్వలో పడి ఉన్న చెట్టు, పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం కాల్వ వెంబడి వెళ్లి సమస్యలను గుర్తించారు. ఇక్కడ ఏఈ మురళీకృష్ణ, వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, సిబ్బంది, రైతులు ఉన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన ఎస్సీ స్టడీ సర్కిల్ అభ్యర్థులు

ఎదులాపురం, డిసెంబర్ 16: ఇటీవల విడుదలైనా ఎస్ఎస్సీ-జీడీ సెంట్రల్ పోలీస్ ఉద్యోగాల్లో ఎనిమిది మంది ఎంపికైనట్లు ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ డాక్టర్ కుంటాల రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి భగత్ సునీతా కుమారి ప్రత్యేక అభినందనలు తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు స్టడీ సర్కిల్ ద్వారా కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని సూచించారు.

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి

తలమడుగు, డిసెంబర్ 16 : విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని మండల విద్యాశాఖ అధికారి వెంకట్ రావ్ అన్నారు. సోమవారం కొత్తూరు ప్రాథమిక పాఠశాల, సాయి లింగి గ్రామంలోని కేజీబీవీలను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారంగా అందించాలన్నారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

పాఠశాల సమయాన్ని మార్చాలి

ఎదులాపురం, డిసెంబర్ 16: ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా చలితో ఇబ్బందులు పడుతున్నందున పాఠశాల సమయాలలో మార్పులు చేయాలని టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సాయిరి శ్రీకాంత్, మినాక జలంధర్ రెడ్డి అన్నారు. ఈ విషయమై సోమవారం కలెక్టరేట్ ఏవో రామ్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా పాఠశాలల పని వేళలను ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు మార్చాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో నారాయణ, ముస్కు సంజీవ రెడ్డి ఉన్నారు.

ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 16: ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అదికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగానికి ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న అర్జీలను వారంలోగా పరిష్కరించాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫొటో, వీడియో గ్రాఫర్ల కార్యవర్గం

ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

కడెం, డిసెంబర్ 16: కడెం, దస్తురాబాద్ మండలాల ఫొటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. కడెం రామాలయం వద్ద రెండు మండలాల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆయిట్ల ప్రవీణ్‌కుమార్, చింతామణి శ్రీనివాస కృష్ణస్వామి ఆధ్వర్యంలో సంక్షేమ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల గౌరవాధ్యక్షుడిగా గంప ప్రసాద్, అధ్యక్షుడిగా మేకల రాజు, ఉపాధ్యక్షుడిగా పెరగాని రాజు, ప్రధాన కార్యదర్శిగా మల్యాల సుమన్‌యాదవ్, కోశాధికారిగా దుర్గం ప్రసాద్, సహాయ కార్యదర్శిగా దొనకంటి ముఖేశ్, ప్రచార కార్యదర్శిగా కనపర్తి గోవర్ధనచారి, కుటుంబ భరోసా ఇన్‌చార్జిగా జడ రమేశ్, ముఖ్య సలహాదారులుగా దొంతుల రాజేశ్వర్, గుబ్బలి శ్రీనివాస్, కోర్ కమిటీ అధ్యక్షుడిగా గద్దల రంజిత్, బత్తుల వెంకటేశ్, బొమ్మెన నరేశ్, కనపర్తి లక్ష్మణాచారి, రొడ్డ చందు, మంత్రి నరేశ్, బోనగిరి ప్రవీణ్, దుర్గం విజయ్‌ని ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు రాజు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగం వంశీ, ఎలిగేటి మల్లేశ్, ఖానాపూర్ మండల అధ్యక్ష, కార్యదర్శులు గుగ్లిళ్ల ఎల్లయ్య, వరుణ్, నిర్మల్ కెమెరా క్లబ్ అధ్యక్షుడు సుమన్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

సోమనాథ్ సూర్య వంశీకి నివాళి

ఎదులాపురం, డిసెంబర్ 16 : దేశంలో బీజేపీ హయాంలో దళితులపై దాడులు పెరిగిపోయాయిని భారతీయ బౌద్ధమహాసభ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నసాడే ప్రజ్ఞాకుమార్ అన్నారు. మహారాష్ట్రలోని పర్భనిలో భారతీయ రాజ్యాంగాన్ని కొందరు దుండగులు రెండు రోజుల క్రితం చింపేసినటువంటి ఘటనలో సోమనాథ్ సూర్య వంశీ అనే న్యాయ విద్యార్థిని పోలీసులు అమానుషంగా అరెస్టు చేసి చిత్రహింసలకు గురి చేసి లాకప్‌లోనే చంపివేసిన విషయం తెలిసిందే. సోమవారం మహా ప్రజ్ఞా బుద్ధ విహార్‌లో షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ, మహా ప్రజ్ఞ బుద్ధ బీహార్ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భీంరావ్ వాగ్మారే, భారతీయ బౌద్ధమహా సభ కేంద్రియ శిక్షక్ కాంతారావు వాగ్మారే, మహిళా ఉపాధ్యాయురాలు కుష్యర్త లాండ్గే, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు పట్టాడే రాజు, మహిళా విభాగం అధ్యక్షురాలు ఉజ్వల బాయి దూడ, మాయవతి బాయ్ ససానే, మహా ప్రజ్ఞా బుద్ధ విహార్ డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు రత్నాజడే ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

ఎదులాపురం: కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

ఎదులాపురం, డిసెంబర్ 16 : మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి లింగాల చిన్నన్న డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల చిన్నన్న మాట్లాడుతూ కోడి గుడ్లు, వంట సామగ్రిని ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. ఎటువంటి షరతులు లేకుండా బ్యాంకు రుణాలు అందించాలని, వంట గ్యాస్‌ను రాయితీపై ఇవ్వాలన్నారు. కార్మికులకు యూనిఫాంలు అందించి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. సమస్యలు పరిష్కారం కాని పక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

డీఈవోకు వినతి

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 16 : మెనూ చార్జీలు పెంచకుండా మెనూ ప్రకారం వంట చేయడం సాధ్యం కాదని మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేట్ పరం చేసే విధానాన్ని విరమించుకోవాలని కోరుతూ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్మల్‌లో డీఈవో రామారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు భూక్యా రమేశ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే మెనూ చార్జీలు మార్కెట్ ధరలకు వ్యత్యాసంగా ఉన్నాయని ఇలాంటి పరిస్థితుల్లో మెనూ ప్రకారం రెండు కూరలు, మూడు కోడిగ్రుడ్లు అందించడం సాధ్యం కాదని అన్నారు. మెనూ చార్జీలు తరగతితో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి రూ.25 చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు చిట్యాల లక్ష్మి, మానస, సాయవ్వ, గంగయ్య పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ ఎన్నిక

ఎదులాపురం, డిసెంబర్ 16 : ఆదిలాబాద్‌లోని అంబేద్కర్ భవనంలో జరిగిన టీఎస్ యూటీఎఫ్ 6వ మహాసభలో రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య సమక్షంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆదిలాబాద్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కే కిష్టన్న, ప్రధాన కార్యదర్శిగా వీ అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే 165 మంది జిల్లా మహాసభ ప్రతినిధుల నుంచి 81 మందితో జిల్లా కమిటీ ఎన్నికైంది. 15 మంది ఆఫీసు బేరర్లు, 12 మంది కన్వీనర్లుగా నూతన కమిటీ నిర్మాణమైంది. జిల్లా ఉపాధ్యక్షులుగా టీ సూర్యకుమార్, సురేఖ, కోశాధికారిగా కే శ్రీనివాస్, కార్యదర్శులుగా స్వామి, గౌస్ మొహియుద్దీన్, ఇస్తారి, కుమ్ర శ్రీనివాస్, సీ విలాస్, ఎం శ్యాం సుందర్, శివన్న, గణేశ్, శ్రీలత, ఆర్ మీరా, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా వాయ్ అశోక్ రెడ్డి, సభ్యులుగా అశోక్, ఎస్ గంగయ్య, కే రాజశేఖర్, ఉమెన్ సబ్ కమిటీ కన్వీనర్‌గా పీ స్వరూపారాణి, సోషల్ మీడియా కన్వీనర్‌గా కే శంకర్, వాయిస్ ఆఫ్ తెలంగాణ పత్రిక కన్వీనర్‌గా ఎం మహేందర్, కల్చరల్ కన్వీనర్‌గా ఎ లక్ష్మీనారాయణ, ఆకాడమిక్ కన్వీనర్‌గా ఎ జగదీశ్, స్పోర్ట్స్ కన్వీనర్‌గా ఎ సురేశ్, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కౌన్సిలర్ సభ్యులుగా ఎన్ గణేశ్, ఎస్ చిన్నయ్యను ఎన్నుకున్నారు.

పంచాయతీ కార్యదర్శి డిప్యూటేషన్ రద్దు చేయాలి

నార్నూర్, డిసెంబర్ 16 : గుండాల గ్రామంలో పంచాయతీ కార్యదర్శి డిప్యూటేషన్‌ను రద్దు చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండలాధ్యక్షుడు ఆడా శ్రీరామ్ డిమాండ్ చేశారు. సోమవారం గుండాల గ్రామంలో ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణ ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ఎల్లవేళలో అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తున్న పంచాయతీ కార్యదర్శి రాజుపై కక్షతో ఇచ్చోడ మండలానికి డిప్యూటేషన్ చేయడం సరికాదన్నారు. పంచాయతీ కార్యదర్శి డిప్యూటేషన్‌ను తక్షణమే రద్దు చేయాలని మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లామని, సంబంధిత శాఖ అధికారులను కలిసి ఓ అధికారి చేసిన ఫిర్యాదును వివరిస్తామన్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి డిప్యూటేషన్ రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇక్కడ గ్రామపెద్దలు ఉన్నారు.

ఉట్నూర్ ఐటీడీఏ ముట్టడికి తరలివెళ్లిన కొలాం ఆదివాసులు

ఇంద్రవెల్లి, డిసెంబర్ 16: అక్రమంగా కొలాం తెగలో చేరిన మన్నేవార్లను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని సోమవారం నిర్వహించిన ఉట్నూర్ ఐటీడీఏ ముట్టడితో పాటు మహాధర్నా కార్యక్రమానికి ఇంద్రవెల్లి మండలంలోని కొలాం ఆదివాసీ గిరిజనులు తరలివెళ్లారు. పాటగూడ, హర్కాపూర్ కొలాంగూడ, బొడ్డిగూడ, మర్కాగూడ, గట్టెపల్లి కొలాంగూడ, టేకిడిగూడ గ్రామాలకు చెందిన కొలాం ఆదివాసీ గిరిజనులు మండల కేంద్రానికి వచ్చి అక్కడి నుంచి ప్రత్యేక వాహనాలతో ఉట్నూర్ ఐటీడీఏకు తరలివెళ్లారు. కార్యక్రమంలో కొలాం ఆదివాసీ గిరిజనులు మానిక్‌రావ్, ఆత్రం మాధవ్, అమృత్‌రావ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

ఉట్నూర్, డిసెంబర్ 16 : గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరిత గతిన చర్యలు చేపట్టాలని ఉట్నూర్ ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్‌లో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో అర్జీలను స్వీకరించారు. గాదిగూడ మండలం శివన్న గ్రామానికి చెందిన రాజు తనకు ఆర్థిక సాయం చేయాలని, ఉట్నూర్ మండలం పిట్లగూడ గ్రామానికి చెందిన పద్మ అంగన్‌వాడీలో ఉద్యోగం కల్పించాలని, మంచిర్యాలకు చెందిన లింగవ్వ ఉద్యోగం ఇప్పించాలని, అలాగే డబుల్ బెడ్రూం ఇల్లు, స్వయం ఉపాధి పథకాలు కావాలని, వ్యవసాయ, రెవెన్యూ శాఖల సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని అర్జీలు పెట్టుకున్నారు. ఈ దర్బార్‌లో ఏపీవో జనరల్ వసంత్‌రావ్, ఏపీవో పీవీటీజీ మెస్రం మనోహర్, ఐసీడీసీ సీడీపీవో ఉమాదేవి, పీహెచ్‌వో సందీప్ కుమార్, డీపీవో ప్రవీణ్, మేనేజర్ లింగు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బోథ్‌ను వణికిస్తున్న చలి

బోథ్, డిసెంబర్ 16: బోథ్ ప్రాంతాన్ని చలి వణికిస్తున్నది. రెండు, మూడు రోజులుగా ఈ ప్రాంతంలో ఐదు నుంచి ఆరు డిగ్రీలు రాత్రి పూట ఉష్ణోగ్రత నమోదవుతుంది. చలితోపాటు శీతల గాలులతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమవారం సాయంత్రం ఐదు గంటల నుంచే విపరీతమైన చలి కాస్తుండడంతో 6.4 కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ప్రజలు గ్రామాల్లో చలి మంటలు కాచుకుంటున్నారు. వృద్ధులు, చిన్నారులు చలి తీవ్రతతో అసౌకార్యానికి గురయ్యారు. మరోవైపు కంది, పత్తి, శనగ, పంటల కాపాలకు పొలాలకు వెళ్లాల్సిన రైతులు చలి మూలంగా అవస్థలు పడ్డారు.

సమాజంలో చైతన్యం తీసుకురావాలి

ఎదులాపురం, డిసెంబర్ 16: భవిష్యత్‌లో మరిన్ని సైన్స్ కార్యక్రమాలు నిర్వహించి సమాజంలో చైతన్యం తీసుకురావాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆదిలాబాద్‌లోని టీటీడీసీలో నిర్వహించిన జన విజ్ఞాన వేదిక రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబురాల ముగింపు వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. 33 జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ప్రణీత, జిల్లా సైన్స్ అధికారి రఘురమణ, డాక్టర్ తంగరాజన్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ, రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీనాథ్, బీఎన్ రెడ్డి, సత్యం,